SAGAR BOREWELLS
Ph: 7981075683, 9652246869

Pro. M.Rameshbabu
Mangalagiri

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu.com rajadhaniv Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015

అమరావతి (Amaravati) సంపుటి (Vol):6 సంచిక (Issue):25 పేజీలు (Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Weekly) వెల(Rate):రూ. 2.00 సోమవారం 17-ఆదివారం23, మే 2021

## 500 బెడ్లతో ఏర్పాటు చేస్తున్న తాత్కాలిక ఆస్పత్రి

- అన్ని వసతులతో 500 బెడ్ల తాత్కాలిక ఆస్పత్రి వేగంగా సిద్ధం కావాలి
- అధికారులు సమన్వయంతో పని చేసి ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేయాలి
- సమయాన్ని వృధా చేయకుండా పనులు చేపట్టాలి
- టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ గంధం చంద్రుడు



**రాజధాని వార్తలు:** విపత్కర పరిస్థితుల నేపథ్యంలో సమయాన్ని వృధా చేయకుండా పనులు వేగంగా చేపట్టి తాడిపత్రి సమీపంలో అర్జాస్ స్టీల్స్ వద్ద 500 బెడ్లతో ఏర్పాటు చేస్తున్న తాత్కాలిక ఆస్పత్రిని త్వరితగతిన సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గంధం చంద్రుడు ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నుంచి పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ ఈ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, డిఎంఅండ్హెచ్ఓ, ఓటిసి, ఆర్డీఓ తదితరులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా 500 ఆక్సిజన్ బెడ్లతో ఏర్పాటు చేస్తున్న తాత్కాలిక ఆస్పత్రిలో విద్యుత్, నీరు, ఆహారం సరఫరా, వైద్య సిబ్బందికి వసతి తదితర అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు.. తాత్కాలిక ఆసుపత్రిలో 1000 %ఎబు ఐ% ఎలక్ట్రికల్ సర్వీస్ ఏర్పాటుకు సంబంధించి ఏపీ ఎమ్ఎస్ ఐడీసీ అధికారులతో సమన్వయం చేసుకుని రెండు రోజుల్లో విద్యుత్ పనులను పూర్తి చేయాలని ఎస్ ఈ వరకుమార్ ను ఆదేశించార

బెంగళూరు నుంచి ఆక్సిజన్ సరఫరా కోసం అవసరమయ్యే పైపులు, ఢిల్లీ, ముంబైల నుంచి ప్రెజర్ వాల్వుల సరఫరా వీలైనంత త్వరగా తెప్పించాలని సంబంధిత ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు..అందుకు కావాల్సిన సాయం అందిస్తామన్నారు

ఆసుపత్రికి ఆక్సిజన్ సరఫరా చేసేందుకు అవసరమైన ఆక్సిజన్ వెజెల్ ఫౌండేషన్ పనులు రేపట్లోగా పూర్తి చేస్తామని అర్జాస్ జీఎం అనిర్బంద్ దత్తా హామీ తెలిపారు.

ఒక ఫ్లో మీటర్, రెండు ఫ్లో కంట్రోల్ వాల్వుల కొరత ఉందని అనిర్బంద్ దత్తా తెల్పగా వాటిని వెంటనే అందిస్తామని జీఎం ఇండస్ట్రీస్ అజయ్ కుమార్ తెలిపారు..

తాత్కాలిక ఆస్పత్రికి నీటి సరఫరాకు సంబంధించి కలెక్టర్ ఆరా తీశారు.%ఎ% ఆస్పత్రి ఏర్పాటు చేస్తున్న ప్రాంతం వద్ద ఒక తాగునీటి పైపులైన్ వెళ్తోందని, అందులోనుంచి ఒక ప్రత్యేక పైపులైను ఏర్పాటు చేసి ఆస్పత్రికి నీటిని సరఫరా చేస్తామని ఆర్డబ్ల్యూఎస్ డీఈ తెలిపారు. ఆస్పత్రి ఏర్పాటు చేస్తున్న ప్రాంతం వద్ద అదనంగా ఒక బోరు ఉందని, అవసరమైతే అక్కడి నుంచి నీటి సరఫరా చేసి ట్యాంకు ని భర్తీ చేసేలా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అందుకు సంబంధించి మోటార్లు, బూస్టర్లను ఏర్పాటు చేసి ట్యాంకులను నింపడం జరుగుతుందని డి ఈ తెలిపారు. ఆస్పత్రి వద్ద 60 వేల సామర్థ్యం కలిగిన రెండు ట్యాంకులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. దీంతో పాటు అదనంగా 5 నుంచి 6 మంచినీటి ట్యాంకర్ లను ఆస్పత్రి వద్ద అందుబాటులో ఉంచాలని డి ఈ ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు

తాత్కాలిక ఆస్పత్రిలో అవసరమైన 150 మంది డాక్టర్లు, 64 మంది స్టాఫ్ నర్సులు, ఎఫ్ ఎన్ఓలు, ఎంఎన్ఓలను ఏర్పాటు చేయాలని డిఎంఅండ్హెచ్ఓని ఆదేశించారు. ఆస్పత్రికి వచ్చే 500 మంది పేషెంట్లు, సహాయకులు 500 మంది, ఇంకా ఇతర విజిటర్లు- 250 మంది, వైద్య సిబ్బంది 250 అనుకున్నా 1500 నుంచి 1600 మంది కి కావాల్సిన వసతుల ఏర్పాట్లలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. పేషెంట్లకు టూరిజం శాఖ భోజనం ఏర్పాటు చేయాలని, అందుకు తగిన విధంగా ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేసుకోవాలని టూరిజం శాఖ ఆర్డీ ని ఆదేశించారు. మొదటి రోజు నుంచి ఆలస్యం లేకుండా కరోనా బాధితులకు వేళకు భోజనం అందించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. తాడిపత్రి పట్టణ ప్రజలకు మునిసిపాలిటీ అందిస్తున్న పైపు లైన్ ద్వారా లక్ష 20 వేల లీటర్ల సామర్థ్యం ఉన్న నీళ్ల ట్యాంకును నిర్మించనున్నామన్నారు. ఇంకా ఎక్కువ నీరు కావాలంటే బోరు ద్వారా నీటిని అందించాలన్నారు. తాత్కాలిక ఆస్పత్రిలో ఆక్సిజన్ అవసరం ఉన్న పేషంట్లు మాత్రమే ఉంటారని, వెంటిలేటర్లు ఉండవని, .డ్రగ్స్, డీఎంహెచ్ఓ శాఖలు సమన్వయంతో పని చేసుకుని కావాల్సిన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. త్వరగా అన్ని వసతులు పూర్తి కావాలన్నారు. ఆస్పత్రికి సూపరింటెండెంట్ గా మంచి ఆఫీసర్ ను నియమించాలని, ఆస్పత్రిలో సిబ్బందిని నియమించి వారికి శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలన్నారు. నర్సింగ్ కాలేజీలతో మాట్లాడి, నర్సింగ్ స్టూడెంట్లు అందరినీ కోవిడ్ డ్యూటీలో ఉపయోగించుకునే ప్రయత్నం చేయాలన్నారు. సీనియర్ హెడ్ నర్సులతో పాటు నూతనంగా నియమించుకున్న సిబ్బంది పని చేసేలా ప్లాన్ చేసుకోవాలన్నారు.

తాత్కాలిక అస్పత్రి చుట్టూ ఏర్పాటు చేస్తున్న ప్రహరీ గోడను త్వరగా పూర్తి చేయాలని, గ్రౌండ్ లెవెలింగ్, ఫ్లోరింగ్ పనులు వేగంగా చేపట్టాల ని అధికారులను ఆదేశించారు

తాత్కాలిక ఆస్పత్రి వద్ద పార్కింగ్ కు ఎలాంటి సమస్య రాకుండా ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేసి పార్కింగ్ ఏర్పాట్లు చేపట్టాలని ఓటిసి ఆదేశించారు. తాత్కాలిక ఆస్పత్రి వద్ద ఎన్ని అంబులెన్సులు అవసరమవుతాయో అందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాలని డిఎంఅండ్హెచ్ఓని ఆదేశించారు. ఆస్పత్రి వద్ద అగ్నిమాపక యంత్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా ఫైర్ ఆఫీసర్ కి తెలియజేయాలని ఆర్డీవోకు జిల్లా కలెక్టర్ సూచించారు.

జాయింట్ కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ తాడిపత్రి ఆస్పత్రిలో టెంపరరీ టాయిలెట్ యూనిట్ల మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఇందుకోసం 300 క్యాన్ల నీటిని అందుబాటులో ఉంచాలన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఫైర్ ఇంజిన్లు అందుబాటులో ఉంచాలని, సబ్ స్టేషన్లో ఏదైనా సమస్య వస్తే ఎలక్ట్రికల్ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. వెంటిలేషన్ కోసం ఎగ్జాస్ట్ ఫ్యాన్ ఏర్పాటు చేయాలని, ఏసీ లేదా వెంటిలేషన్ లేకపోతే ఇబ్బంది అవుతుందన్నారు. స్ట్రెచర్లు, వీల్ చైర్లు అన్నీ ఉండేలా చూసుకోవాలని సూచించారు.

### జూన్ 22న వైయస్సార్ చేయూత :

**వచ్చే నెలలో అమలయ్యే సంక్షేమ పథకాల తేదీలు ఖరారు** :అమరావతి: కరోనా విపత్తులోనూ పేదలు ఇబ్బంది పడకూడదని ప్రభుత్వం జూన్‌లో అమలు చేసే నవరత్నాల పథకాల తేదీలను ఖరారు చేసింది. వైయస్సార్ చేయూత, వైయస్సార్ వాహన మిత్ర, జగనన్న తోడు పథకాలను వచ్చే నెలలో అమలు చేయనున్నట్టు ప్రకటించింది. ఏ తేదీన ఏ పథకం అమలు చేయనుందో ప్రభుత్వం శుక్రవారం నిర్ణయించింది.

☆ **జూన్ 8న జగనన్న తోడు** , ☆ **జూన్ 15న వైయస్ఆర్ వాహన మిత్ర** ☆ **జూన్ 22న వైయస్ఆర్ చేయూత**

### విజయవాడలో శాశ్వత వ్యాక్సిన్ కేంద్రాలు

1 రాజీవ్ నగర్ హాస్పిటల్, రాజీవ్ నగర్
2 మాకినేని బసవపున్నయ్య స్టేడియం, సింగ్ నగర్
3 ఏకేటీపీఎం హైస్కూల్, సత్యనారాయణపురం
4 మధురానగర్ డిస్పెన్సరీ, మధురానగర్
5 జీడీఈటీ స్కూల్, పటమట
6 గుణదల స్కూల్, గుణదల
7 ఏపీఎస్ఆర్ఎంసీ హైస్కూల్, కృష్ణలంక
8 శాంపిల్ బిల్డింగ్, రాణిగారితోట
9 కేబీఎన్ కాలేజీ, కొత్తపేట, వన్ టౌన్
10 షాదీఖానా, భవానీపురం
11 హౌసింగ్ బోర్డ్ కళ్యాణమంటపం, హెచ్.బి.కాలనీ
12 డీఎస్ఆర్ స్కూల్, కొత్తపేట
13 కౌతా సుబ్బారావు స్కూల్, పూర్ణానందంపేట

### ఏపీఎన్ఆర్టీఎస్ అధ్యక్షుడు-రూ.25 లక్షల విరాళం




**రాజధాని వార్తలు, డెస్క్:** కోవిడ్-19 నివారణలో భాగంగా సహాయ చర్యల (ఉచిత వ్యాక్సినేషన్) కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీఎన్ఆర్టీఎస్) అధ్యక్షుడు వెంకట్ ఎస్ మేడపాటి ఆయన సతీమణి రామలక్ష్మి రూ.25 లక్షల విరాళాన్ని అందించారు. సంబంధిత చెక్‌ను వెంకట్ ఎస్ మేడపాటి కుటుంబ సభ్యులు సీఎం కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసి అందజేశారు.

### పారిశుధ్యం - రాయపూడి

**రాజధాని వార్తలు, డెస్క్:** పారిశుధ్యం - రాయపూడి గ్రామంలో పెరుగుతున్న కరోనా వ్యాధి దృష్ట్యా ప్రతి రోజూ కరోనా నియమాలనుసారం పారిశుధ్యం కార్యక్రమాలు చేపట్టాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. గ్రామంలో ఇప్పటికే పదుల సంఖ్యలో కరోనా మృతులు. గత వారంలో 42 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. వారందరికీ కావలసిన మెడికల్ కిట్లు ప్రభుత్వం వారు అందిస్తున్నప్పటికీ వ్యాధి గురించి అవగాహనా లోపం తో సరైన సమయంలో మందులు వాడకపోవడం వల్లనో లేక కొంచెం ఉపశమనం లభిస్తే జరిగే నిర్లక్ష్యం వల్లనో ఏమో ఈ వ్యాధి బారిన పడి మరణిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కరోనా కేర్ సెంటర్ కు వెళ్ళితే సకాలంలో వైద్యం అందించే అవకాశం ఉంటుంది. ఆ దిశగా గ్రామస్తులను చైతన్యం చేయవలసిన బాధ్యత గ్రామా సచివాలయ అధికారులపైనా, సిబ్బంది పైన ఇంటిని ఉంది.

ఇప్పటికే జిల్లా వైద్య అధికారి తుళ్లూరు లో ఒక కోవిడ్ కేర్ సెంటర్ ఏర్పాటు చేసే ఉద్దేశంతో మండల కేంద్రమైన తుళ్లూరు ప్రాథమిక వైద్యశాలను సందర్శించటమైంది. త్వరలో ఈ ప్రాంతంలో ఏర్పాటు చేస్తే రోగులకు సరైన సమయంలో సరైన చికిత్స అందే అవకాశముంది. అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటే బావుంటుందని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

### ఏపీ: 20న అసెంబ్లీ, మండలి సమావేశాలు

- నోటిఫికేషన్ జారీ చేసిన గవర్నర్

అమరావతి: పూర్తి స్థాయి రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ఈ నెల 20వ తేదీన అసెంబ్లీతో పాటు శాసన మండలి సమావేశం కానుంది. ఈ మేరకు గవర్నర్ విశ్వ భూషణ్ హరిచందన్ గురువారం నోటిఫికేషన్ జారీ చేశారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు రెండు చోట్లా సమావేశం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. కోవిడ్-19 ఉధృతి, వ్యాక్సినేషన్ నేపథ్యంలో ఈ సమావేశాలను ఒక రోజుకే పరిమితం చేయాలా? లేదా మరి కొన్ని రోజులు నిర్వహించాలా అనే విషయంపై శాసన సభా వ్యవహారాల సలహా కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు.

### లోపలి పేజీల్లో ...

◆ జర్నలిస్టులకు సహకారం అందించాలి - మచ్చా రామలింగారెడ్డి -2లో
◆ సీఎం లేఖకు-స్పందించిన కేంద్రం -2లో
◆ కరోనా-పిల్లల్లో కనిపించే లక్షణాలు ఇవే -2లో
◆ సీబీసీఐడీ స్పెషల్ కోర్టుకు ఎంపీ రఘురామ -2లో
◆ ఆక్సిజన్ సేకరణ, పంపిణీలో ఏపీ పురోగతి -3లో
◆ ప్రగతి భారత్' కోవిడ్ కేర్ సెంటర్ -3లో
◆ భారత్ బయోటెక్ కోవ్యాక్సిన్ మరో ముందడుగు -3లో
◆ ప్రజా సేవలో గిరిజా న్యూరో సెంటర్ - 4లో
◆ ఉసిరి.. ఎన్నెన్నో ఉపయోగాలు - 4లో

State Control Room Number: 0866 2410978

Health Advisory Helpline: 104



# రాజధాని వార్తలు

కలం

## వైద్యాన్ని ఉచితంగా అందించే ప్రయత్నం...

కరోనా మహమ్మారి రెండవ వెవ్ పాలకులకు, అధికారులకు , ప్రజలకు అనేక గుణపాఠాలు నేర్పింది. ఆలస్యంగా నైనా 130 కోట్ల కి పైగా ఉన్న జనాభాకు వాక్సిన్ యుద్ధ ప్రాతిపదికగా వేయాలని పాలకులు నిర్ణయించారు. ఆ దిశగా డిసెంబర్ 2021 నాటికీ 216 కోట్ల టీకాలను తయారు చేయాలనీ అనేక కంపెనీలను పురమాయించారు, ఇంకా మరికొన్ని కంపెనీస్ లను కూడా సన్నద్ధం చేస్తున్నారు. దీనంతటికి ఒక బృహత్తర ప్రణాళిక ప్రభుత్వం విడుదల చేస్తే మంచిది. ప్రజలకు భరోసా గా ఉంటుంది. అధికారులను, టీకా తయారు చేసే కంపెనీలను బాధ్యులుగా చేయవలసి ఉంది. లేకపోతె చెప్పింది చేయటానికి మరింత సమయం పడే అవకాశం ఉంది. అవసరమైతే అడ్వాన్స్ చెల్లిచి పని చేయించుకోవాలి. లేకపోతె ప్రజలు నష్టపోతారు. చేసిన పని వృధా ప్రయాస అవుతుంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలకు విదేశీ టీకాలు కొనుగోలు చేయటానికి అవసరమైన పరిమితులను అత్యంత తొందరగా కేంద్ర ప్రభుత్వం ఇవ్వవలసి ఉంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలకు రావలసిన పైకాన్ని తక్షణమే విడుదల చేయాలి. అలాగే రుణ సదుపాయాలకు కావలసిన చేయూతను కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలి. టీకా ముందుగా ఎవరికీ వేయాలో రాష్ట్ర ప్రభుత్వాలకు స్వేచ్ఛను ఇవ్వాలి.

కోవిడ్-19 వ్యాధి పిల్లలకు వస్తోంది. వ్యాధి లక్షణాలు కొంచెం బిన్నంగా ఉన్నాయని సైంటిస్ట్స్ చెప్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిల్లకు వచ్చే ఈ వ్యాధి లక్షణాలను విస్తృత ప్రచారం చేయాలి. ముఖ్యంగా టివి, సోషల్ మీడియా, యూట్యూబ్ చానెల్స్, పత్రికల ద్వారా నిరంతర ప్రచారం జరగాలి. గ్రామాలలో గ్రామ సెక్రెటరియేట్ ద్వారా ఇంటింటికి తెలియపర్చాలి. ఇప్పటికే కరోనా వ్యాధి గురించి అవగాహనా లేక మారుమూల గ్రామాలలో అనేకమంది చనిపోవటం తెలిసేయిందే. అలాగే పిల్లల హాస్పిటల్స్ కు కావలసిన మౌలిక సదుపాయాలను మెరుగు పరుచుకోవాలి. మందులు అలాంటివి ఎన్ని కావాలో ముందస్తు ప్రణాళిక వేసుకుంటే మంచిది. ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్ లో ప్రత్యేక వార్డులను కేటాయించాలి.

రాష్ట్ర ప్రభుత్వాలకు వీలైతే అన్ని ప్రైవేటు హాస్పిటల్స్ ను ప్రభుత్వమే తీసుకుని కరోనా పోయేంతవరకు నడపాలి. ఉచిత వైద్యమే అందించాలి. అవసరమైతే కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్ రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే లాగా చట్టం తీసుకు రావాలి. వచ్చే 5 సంవత్సరాల వరకు అన్ని కంపెనీలు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తే బావుంటుంది. కేంద్ర, రాష్ట్ర, వివిధ కార్పొరేట్ కంపెనీల, యన్ జి ఓ ల సహాయ సహకారంతో కనీసం 2024 వరకు ఆంధ్ర ప్రదేశ్లో వైద్యాన్ని ఉచితంగా అందించే ప్రయత్నం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసే దిశగా అడుగులు వేస్తుందని ఆశిద్దాం.



P.Hussain Khan, M.Sc. NRI Returned
Editor & Publisher - Rajadhani Vartalu
Founder : Vastitude Media Pvt. Ltd.
facebook.com/rajadhanivartaludaily
youtube.com/rajadhanivartalu
rajadhanivartalu.com
rajadhanivartalu@gmail.com
Ph: 9440662699

## సీఎం లేఖకు-స్పందించిన కేంద్రం

■ కోవాగ్జిన్ టెక్నాలజీ బదిలీకి ముందుకొచ్చిన కేంద్రప్రభుత్వం

■ సీఎం వైయస్ జగన్ చూపించిన చొరవపై అభినందనల వెల్లువ



**రాజధాని వార్తలు:** తాడేపల్లి: వ్యాక్సినేషన్‌పై ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధానికి రాసిన లేఖతో కోవాగ్జిన్ టెక్నాలజీని బదిలీ చేయడానికి కేంద్రప్రభుత్వం ముందుకొచ్చింది. విశాల ప్రజా ప్రయోజనాల దృష్ట్యా వ్యాక్సిన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు కోవాగ్జిన్ ఫార్ములాను అనుభవం ఉన్న సంస్థలకు బదిలీ చేయాలంటూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఈనెల 11న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాసిన విషయం తెలిసిందే. ఇది భారత ప్రభుత్వ ప్రాపర్టీ కాబట్టి పేటెంట్ విషయంలో ఎటువంటి వివాదాలు ఉండవని సీఎం స్పష్టం చేశారు. సీఎం వైయస్ జగన్ లేఖకు కేంద్ర ప్రభుత్వం స్పందించింది.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ( ఎన్ఐవీ), భారత్ బయోటెక్ సంయుక్తంగా అభివృద్ధి చేసిన కోవాగ్జిన్ టీకా ఉత్పత్తి సామర్థ్యం దేశీయ అవసరాలకు సరిపోనందున వ్యాక్సిన్ ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉన్న ఇతర సంస్థలకు టెక్నాలజీ బదిలీ చేయాలంటూ సీఎం వైయస్ జగన్ ప్రధానికి రాసిన లేఖలో సూచించారు. తద్వారా వ్యాక్సిన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి.. వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేయవచ్చన్నారు.

కోవిడ్-19ను కట్టడి చేయాలంటే అర్హులందరికీ వేగంగా వ్యాక్సిన్ వేయడం ఒక్కటే మార్గమని, ఇందుకోసం ఉత్పత్తిని పెంచడం తప్ప మరోమార్గం లేదని వివరించారు. ఈ విషయాలన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న కేంద్రం అదే దిశగా అడుగులు ముందుకు వేయడంతో సీఎం వైయస్ జగన్ చూపించిన చొరవపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. వ్యాక్సిన్ తయారీకి ఆసక్తి ఉన్న సంస్థలు మూడు వారాల్లో ముందుకు రావాలని కేంద్రం పేర్కొనడంతో పలు కంపెనీలు ఆ దిశగా అడుగులు వేస్తున్నాయి.

## ఏపీలో కొత్తగా 22,517 కరోనా కేసులు - May 15, 2021

## కరోనా నివారణకు ఆత్మ ధైర్యమే మందు

● వైరస్ కట్టడి చేయాలంటే విడివిడిగా జీవించాలి:ఎమ్మెల్యే ఆర్కే,

**రాజధాని వార్తలు,** కరోనా నివారణకు ఆత్మ ధైర్యం ఎంతో ముఖ్యమని మంగళగిరి శాసనసభ్యులు అళ్ల. రామకృష్ణారెడ్డి( ఆర్కె) అన్నారు. శనివారం మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుండిమెడలో ఉన్న కరోనా క్వారంటైన్ సెంటర్ ను ఆయన పరిశీలించారు ముందుగా ఎమ్మెల్యే ఆర్కె కేఎల్ యూనివర్సిటీ బాయ్స్ హాస్టల్ కమిషనర్ నిరంజన్రెడ్డి తాడేపల్లి తాసిల్దార్ శ్రీనివాసుల రెడ్డి లతో కలిసి పరిశీలించారు అనంతరం వైరస్ బారిన పడిన రోగులను పరామర్శించి భోజన సదుపాయాలు ఇతర ఏర్పాట్లు ఎలాగా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు అక్కడ ఉన్నవారందరూ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.

అనంతరం వైద్యం నిర్వహిస్తున్న డాక్టర్ తో మాట్లాడి అవసరమైన మందులు అన్నీ ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు అక్కడ పని చేస్తున్న వైద్యులు తమకు ఇక్కడ నర్సులు అవసరమని అని చెప్పటంతో ఉన్నతాధికారులతో అక్కడి నుంచే మాట్లాడి నర్సులు కేటాయించాలని ఆదేశించారు క్వారంటైన్ సెంటర్ నుంచి డిశ్చార్జ్ అయిన వారితో ఎమ్మెల్యే మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు డాక్టర్లు ఇచ్చిన విటమిన్ టాబ్లెట్లు తప్పనిసరిగా పదిహేను రోజులు వాడాలని డిచార్జి అయినటువంటి వారికి సూచించారు ఈ కార్యక్రమంలో తాడేపల్లి ఎంపీడీవో రాం ప్రసన్న తదితరులు పాల్గొన్నారు...

## కరోనా-పిల్లల్లో కనిపించే లక్షణాలు ఇవే..

■ ఈ లక్షణాలు ఉంటే పిల్లలకు కరోనా సోకినట్లే భావించాలి



ప్రతీకాత్మక చిత్రం

న్యూఢిల్లీ: కరోనా మొదటి దశలో పిల్లల్లో ఎలాంటి లక్షణాలు కనిపించలేదు. గత ఏడాది పిల్లలు, టీనేజర్లు కరోనా బారిన పడిన దాఖలాలు చాలా తక్కువగా కనిపించాయి. కానీ సెకండ్ వేవ్‌లో మహమ్మారి పిల్లలను కూడా వదలడం లేదు. చిన్నారులకు కోవిడ్ సోకుతున్న కేసులు ఇటీవల దేశవ్యాప్తంగా భారీగా పెరుగుతున్నాయి.

**కారణమేంటంటే..**

ఈ ఏడాది ప్రారంభంలో కోవిడ్ కేసులు కాస్త తగ్గుముఖం పట్టాయి. దాంతో పిల్లలు బయటకు వెళ్లి ఆడుకోవడం మొదలుపెట్టారు. యువత కాలేజీలు, పాఠశాలలకు వెళ్లారు. ఈ లోపు కరోనావైరస్‌లో కొత్త మ్యుటేషన్లు పుట్టుకొచ్చాయి. బహిరంగ ప్రదేశాల్లో రద్దీ పెరగడం, సామాజిక దూరం పాటించకపోవడం, వైరస్ కొత్త మ్యుటేషన్‌లకు వేగంగా సోకే లక్షణం ఉండటం.. కేసుల పెరుగుదలకు కొన్ని కారణాలుగా భావిస్తున్నారు.

**కరోనా సోకిన పిల్లల్లో ఉండే లక్షణాలేంటి..**

పిల్లల్లో కోవిడ్ లక్షణాలు ఉన్నాయో లేదో.. ఒకవేళ చిన్నారులు మహమ్మారి బారిన పడితే తీసుకోవాల్సిన చర్యల గురించి ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అనేక మార్గాలు, మార్గదర్శకాలతో కూడిన జాబితాను విడుదల చేసింది. ఇక మంత్రిత్వ శాఖ ప్రకారం పిల్లల్లో ఎక్కువ మంది లక్షణాలు లేకుండానే మహమ్మారి బారిన పడుతున్నారని.. చాలా తక్కువ కేసుల్లోనే సింప్టమ్స్ కనిపిస్తున్నాయని తెలిపింది.

పిల్లల్లో జ్వరం, పొడి దగ్గు, గొంతు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు,రుచి, వాసన కోల్పోవడం, మయాల్జియా(కండరాల నొప్పి, స్నాయువులో నొప్పి), రినోరియా(ముక్కు నుంచి విపరీతంగా నీరు కారడం.. క్రమేణా అది చిక్కని శ్లేష్మంగా మారడం), కొద్ది మంది పిల్లల్లో జీర్ణశయాంతర సమస్యలు కూడా కనిపిస్తున్నాయి. అయితే వీటితో పాటు వాంతులు, విరేచనాలు, తలనొప్పి, ఒళ్లు నొప్పులు ఉంటే కచ్చితంగా కరోనావైరస్ సోకిందని అనుమానించాలి. పసివాళ్లు నొప్పిగా ఉందని చెప్పలేరు కాబట్టి వాళు నిరంతరం ఏడుస్తున్నా, విచిత్రంగా ప్రవర్తిస్తున్నా నొప్పితో బాధపడుతున్నారని అనుమానించాలి.

**చికిత్స, ఆస్పత్రికి వెళ్లాల్సిన పరిస్థితులు**

సాధారణంగా పిల్లలు కోవిడ్ బారిన పడితే త్వరగానే కోలుకుంటారని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇక లక్షణాలు కనిపంచని వారిని ఇంట్లోనే ఉంచి చికిత్స అందివ్వాలని.. ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపింది.

విడవకుండా గొంతు నొప్పి, దగ్గు ఉన్నప్పుడు, తీవ్ర అస్వస్థతకు గురైనప్పుడు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తినా, ఆయసం, ఆక్సిజన్ లెవల్స్ 90 శాతం కన్నా పడిపోయినా, విడవకుండా వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి ఉంటే వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లాలి.

## ఇంటి నుండి పని

**రాష్ట్రంలోని లోని అన్ని యూనిట్ అధికారులకు డిజిపి గౌతం సవాంగ్ ఆదేశాలు**

పోలీస్ శాఖ లోని గర్భిణీ మహిళా సిబ్బందిని ఇంటి నుండి పని చేయడానికి అనుమతించాలని జిల్లా ఎస్పీలు, కమిషనర్లకు ఆదేశాలు జారీచేయడం జరిగింది. దేశాలను తక్షణమే అమలు చేయడంతో పాటు గర్భిణీ మహిళా సిబ్బంది ఆరోగ్యం, ప్రత్యేక వైద్య సదుపాయల అవసరాలకు తగిన జాగ్రత్తలు తీసుకోవడం, వారి యోగాక్షేమలను క్రమం తప్పకుండ పర్యవేక్షించడం అంతే కాకుండా యూనిట్ల వారిగా గర్భిణీ మహిళా సిబ్బంది పూర్తి వివరాలను మంగళగిరి లోని చీఫ్ ఆఫీసుకు తెలియజేయాలని, వారి ఆరోగ్య పరిస్థితుల పైన డిజి కంట్రోల్ కార్యాలయం నిరంతరం పర్యవేక్షిస్తుందని తెలిపారు

**COVID HELP LINE**
**104**

## జర్నలిస్టులకు సహకారం అందించాలి - మచ్చా రామలింగారెడ్డి

- ● జర్నలిస్టులను కరోనా వారియర్స్ గా గుర్తించాలి
- ● చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు 5 లక్షలు ఇవ్వాలి
- ● జనంలో మీడియా పట్ల వ్యతిరేకత పెరుగుతోంది జాగ్రత్తలు పాటించాలి
- ● కరోనాతో మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలకు ఉద్యోగం ఇవ్వాలిరాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు అన్ని హాస్పిటల్స్ లో బెడ్లు కేటాయించాలి
- ● కేంద్రం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన పథకంలో జర్నలిస్టులను చేర్చాలి 50 లక్షల బీమా కల్పించాలి
- ● కరోనాతో పోరాడుతున్న జర్నలిస్టులకు తక్షణ సహాయం కింద 50,000 రూపాయలు అందించాలి
- ● రాష్ట్రంలోని జర్నలిస్టులందరికి వెంటనే కరోనా వ్యాక్సిన్ వేయాలి
- ● సీఎం జగన్ ప్రభుత్వానికి ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో జర్నలిస్టులు అండగా ఉండాలి

– మచ్చా రామలింగారెడ్డి,
రాష్ట్ర అధ్యక్షులు (APJDS)



☞ కరోనా సెకండ్ వేవ్ విలయతాండవం చేస్తున్నదని ప్రాణాలకు తెగించి పోరాడుతున్న జర్నలిస్టులను కరోనా వారియర్స్ గా గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాల ఆదుకొని జర్నలిస్టులకు సహకారం అందించాలని మచ్చా రామలింగారెడ్డి కోరారు.

☞ విధినిర్వహణలో ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం చేరవేస్తూ చైతన్యం చేస్తున్న మీడియాను అన్ని విధాలుగా ఆదుకుని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రత్యేకంగా కరోనా బారిన పడిన జర్నలిస్టులకు బెడ్లు కేటాయించాలని జిల్లాకో హాస్పిటల్ ను ప్రత్యేకంగా జర్నలిస్టుల కోసం కేటాయించాలని మచ్చా రామలింగారెడ్డి డిమాండ్ చేశారు.

☞ అనంతపురం నగరంలోని R&B గెస్ట్ హౌస్ నందు ఈరోజు మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు A.P.J.D.S విలేకరుల సమావేశంలో మాట్లాడారు..

☞ కరోనాతో మృతి చెందిన జర్నలిస్టులకు 5 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని మచ్చా రామలింగారెడ్డి డిమాండ్ చేశారు.

☞ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కూడా ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేయకుండా ప్రభుత్వానికి అండగా ఉంటూ కష్ట సమయంలో జర్నలిస్టులు అందరూ స్వీయనియంత్రణ చేసుకొని వార్తలు ఇవ్వాలని అప్పుడు అందరికీ మంచిదని మచ్చా అన్నారు. కరోనాతో విజయం సాధించిన ప్రజలు బయటికి వస్తున్న వారి వార్తలు కూడా ఎక్కువగా ఇవ్వాలని జర్నలిజం ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలి కానీ భయభ్రాంతులకు గురి చేసే విధంగా వ్యవహరించకూడదని సూచించారు.

☞ కరోనాతో ప్రజలు పోరాడుతున్నారని ఈ సమయంలో ప్రభుత్వానికి సీఎం జగన్ కు మీడియా అండగా ఉంటూ జనమును చైతన్యవంతుల్ని చేసి ఈ విపత్తు నుంచి బయటపడేలా ఈ సమయంలో మీడియా పాత్ర చాలా ముఖ్యమైనది గుర్తుంచుకోవాలన్నారు. మనం ఇచ్చే వార్త చూపించే వీడియో ప్రజలను చైతన్యవంతులను చేసే విధంగా ఉండాలి కానీ ఆందోళన పడే విధంగా ఉండకూడదని మచ్చా అన్నారు.

☞ కేంద్రం వెంటనే జర్నలిస్టులను కరోనా వారియర్స్ గా గుర్తించి ప్రధానమంత్రి కళ్యాణ్ యోజన పథకం కింద 50 లక్షల బీమా కల్పించాలి డాక్టర్లకు, సానిటరీ వర్కర్లు, ఇతర వర్గాలకు ఇచ్చిన విధంగానే బీమా సౌకర్యం జర్నలిస్టులకు కల్పించాలి.

☞ ఇప్పటికే కర్ణాటక, ఒరిస్సా, తమిళనాడు, బీహార్, ఉత్తర ప్రదేశ్, కేరళ, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్, మహారాష్ట్ర, తదితర రాష్ట్రాలు జర్నలిస్టులను కరోనా వారియర్స్ గా గుర్తించి ఆయా రాష్ట్రాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారని వెంటనే ఏపీలో కూడా సీ.ఎం జగన్ జర్నలిస్టులను గుర్తించాలని మచ్చా రామలింగరెడ్డి డిమాండ్ చేశారు.

☞ రాష్ట్రంలో కరోనాతో ఫస్ట్, సెకండ్ వేవ్ కలిపి 80 మంది దాకా జర్నలిస్టులు ఇప్పటికే చనిపోయి ఉన్నారని వారి కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలని మచ్చా డిమాండ్ చేశారు.

☞ రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ వారి కుటుంబసభ్యులకు వెంటనే ఉచితంగా వ్యాక్సిన్ వేయాలని జర్నలిస్టులను ప్రభుత్వం కాపాడుకోవాలని అన్నారు.

☞ ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది జర్నలిస్టులు కరోనా బారిన పడి చనిపోయారని వారికి వెంటనే ప్రభుత్వం అక్రిడేషన్ తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికీ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

☞ రాష్ట్ర వ్యాప్తంగా 100 మందికి పైగా జర్నలిస్టులు కరోనా బారిన పడి ఇబ్బంది పడుతున్నారని వెంటనే వారికి తక్షణ ఆర్థిక సాయం కింద 50000 విడుదల చేయాలని సీఎం వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు జర్నలిస్టుల సమస్యలపై దృష్టిపెట్టి ఆదుకోవాలని రామలింగారెడ్డి కోరారు.

☞ కరోనా సమయంలో జర్నలిస్టులందరు ఐకమత్యంగా ఉండాలని జాగ్రత్తలు తీసుకుంటూ వార్తలు ఇవ్వాలని మీకు ఒక కుటుంబం ఉందని గుర్తుంచుకోవాలని మచ్చా జర్నలిస్టులకు సూచించారు.

☞ విలేకర్ల సమావేశంలో వెంకటేష్, మారుతీ, విజయరాజు, షాకీర్, శ్రావణ్, బాలు, జానీ, ఆదినారాయణ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

**Reachout to 1 Lakh readers via Rajadhani Vartalu, Call us at 9440662699**
**RAJADHANIVARTALU.COM**

## 9 ఆస్పత్రులు అవకతవకలకు పాల్పడట్లు నిర్ధారణ

● మొత్తం 15 ఆస్పత్రుల్లో తనిఖీలు... 9 ఆస్పత్రులు అవకతవకలకు పాల్పడట్లు నిర్ధారణ

రాజధాని వార్తలు, డెస్క్:

● ఇప్పటివరకు అవకతవకలకు పాల్పడ్డ మొత్తం 37 ఆస్పత్రులపై యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు

● విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్ కేవీ. రాజేంద్రనాథ్ రెడ్డి

**రాజధాని వార్తలు,** విజయవాడ, 12 మే: రాష్ట్రవ్యాప్తంగా గత రెండు రోజుల్లో మొత్తం 15 ఆస్పత్రులను తనిఖీ చేసి 9 ఆస్పత్రులు అవకతవకలకు పాల్పడట్లు నిర్ధారించి సంబంధిత యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్ కేవీ. రాజేంద్రనాథ్ రెడ్డి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. కోవిడ్ చికిత్సలో అవకతవకలకు పాల్పడుతున్న ఆస్పత్రులపై ఏర్పాటు చేసిన ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు మంగళవారం(11.5.21), బుధవారాలో (12.5.21) కూడా తనిఖీలు నిర్వహించినట్లు, మొత్తంగా ఇప్పటివరకు మొత్తం 37 ఆస్పత్రులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.

ఆస్పత్రుల యాజమాన్యాలు ప్రభుత్వం నిర్ధేశించిన రేట్ల కంటే అధిక మొత్తం వసూలు చేయడం, రెమిడిసివిర్ ఇంజక్షన్లు దుర్వినియోగం చేయడం, బ్లాక్ మార్కెట్ లో అధిక ధరలకు అమ్మడం, ప్రభుత్వం అనుమతి లేకుండా కరోనా చికిత్స నిర్వహించడం, ఆరోగ్యశ్రీ పథకానికి అర్హులైన రోగులకు కరోనా చికిత్సను తిరస్కరిస్తున్నట్లు తమ తనిఖీల్లో గుర్తించడం జరిగిందన్నారు.

పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో ఉన్న చైత్ర హాస్పిటల్ అధికంగా ఛార్జీలు వసూలు చేయడంతో పాటు పేషెంట్లు వారికి సంబంధించిన చికిత్సపై తప్పుడు సమాచారం అందించినట్లు గుర్తించి ఐపీసీ సెక్షన్లు 188, 420 తో పాటు డిజాస్టర్ మేనేజ్ మెంట్ యాక్ట్ లోని సెక్షన్ 53 క్రింద ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్ కేవీ. రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు.

అనంతపురంలోని ఆశా హాస్పిటల్ నందు ప్రభుత్వం నిర్ధేశించిన ధరల కంటే అధికంగా ఛార్జీలు వసూలు చేయడం గుర్తించి ఐపీసీ సెక్షన్ 188, 420, 406 తో పాటు డిజాస్టర్ మేనేజ్ మెంట్ యాక్ట్ లోని సెక్షన్లు 51(ఏ), 53 క్రింద కేసులు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

విశాఖపట్టణం జిల్లా గోపాలపట్టణం ఎస్.ఆర్ హాస్పిటల్ నందు ప్రభుత్వం నిర్ధేశించిన ధరల కంటే అధికంగా ఛార్జీలు వసూలు చేయడం మరియు రెమిడిసివిర్ ఇంజక్షన్లను దుర్వినియోగం చేయడం గుర్తించి ఐపీసీ సెక్షన్ 188, 420తో పాటు డిజాస్టర్ మేనేజ్ మెంట్ యాక్ట్ లోని సెక్షన్లు 51(బి), 53 క్రింద కేసులు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు.

విశాఖపట్టణం జిల్లా అనిల్ నీరుకొండ(ఎన్ఆర్ఐ భీమిలి) హాస్పిటల్ నందు ప్రభుత్వం నిర్ధేశించిన ధరల కంటే అధికంగా ఛార్జీలు వసూలు చేయడం గుర్తించి ఐపీసీ సెక్షన్ 420 క్రింద కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

విశాఖపట్టణంలోని రమ్య హాస్పిటల్ లో అనుమతి లేకుండా కోవిడ్ చికిత్సలు నిర్వహిస్తున్నందుకు మరియు రెమిడిసివిర్ ఇంజక్షన్లను బ్లాక్ మార్కెట్ చేస్తున్నట్లు గుర్తించి ఐపీసీ సెక్షన్ 188, 420తో పాటు డిజాస్టర్ మేనేజ్ మెంట్ యాక్ట్ లోని సెక్షన్లు 51(బి) క్రింద కేసులు నమోదు ఆయన వివరించారు.

విజయవాడలోని అచ్యుత ఎన్ క్లేవ్ లో అనుమతి లేకుండా ప్రైవేట్ ప్రాంగణంలో కోవిడ్ చికిత్సలు అందిస్తున్నట్లు గుర్తించి ఐపీసీ సెక్షన్ 188, 420, 269 క్రింద కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

విజయవాడలోని శ్రీరామ్ హాస్పిటల్ నందు అనుమతి లేకుండా కోవిడ్ చికిత్సలు నిర్వహిస్తున్నందుకు, ప్రభుత్వం నిర్ధేశించిన ధరల కంటే అధికంగా ఛార్జీలు వసూలు చేయడం, రోగులనే స్వంతంగా రెమిడిసివిర్ ఇంజక్షన్లను తెచ్చుకోమని చెబుతున్నట్లు గుర్తించి ఐపీసీ సెక్షన్ 188, 420, 269 తో పాటు డిజాస్టర్ మేనేజ్ మెంట్ యాక్ట్ ప్రకారం సెక్షన్ 51(బి) క్రింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

గుంటూరులోని విశ్వాస్ హాస్పిటల్ నందు ప్రభుత్వం నిర్ధేశించిన ధరల కంటే అధికంగా ఛార్జీలు వసూలు చేయడం, ఆరోగ్యశ్రీ క్రింద చికిత్సలను తిరస్కరిస్తున్నట్లు గుర్తించి ఐపీసీ సెక్షన్ 188, 420, 384 లతో పాటు డిజాస్టర్ మేనేజ్ మెంట్ యాక్ట్ సెక్షన్ 51(బి) క్రింద కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

చిత్తూరు జిల్లా పీలేరులోని డా. ప్రసాద్ హాస్పిటల్ నందు ప్రభుత్వం నిర్ధేశించిన ధరల కంటే అధికంగా ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు గుర్తించి ఐపీసీ సెక్షన్ 188, 420 క్రింద కేసులు నమోదు చేసినట్లు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్ కేవీ. రాజేంద్రనాథ్ రెడ్డి వివరించారు.

### జూన్ 7 నుంచి టెన్త్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు-విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

**రాజధాని వార్తలు, డెస్క్:** జూన్ 7వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. కరోనా కట్టడికి సీఎం వైయస్ జగన్ చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయన్నారు. మంత్రి ఆదిమూలపు సురేష్ మీడియాతో మాట్లాడుతూ.. ఆరోగ్యంతో పాటు విద్యార్థులకు మంచి భవిష్యత్ అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. ప్రస్తుతం షెడ్యూల్ ప్రకారమే టెన్త్ పరీక్షలకు విద్యార్థులు ప్రిపేర్ కావాలని సూచించారు. రాబోయే రోజుల్లో కరోనా పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

## సీబీసీఐడీ స్పెషల్ కోర్టుకు ఎంపీ రఘురామ



**రాజధాని వార్తలు, డెస్క్:**అమరావతి : ఎంపీ రఘురామకృష్ణరాజును అధికారులు సీబీసీఐడీ స్పెషల్ కోర్టులో హాజరుపర్చారు. సీఐడీ పోలీసులు ఆరో అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ ముందు రఘురామను హాజరుపర్చారు. సీఐడీ న్యాయమూర్తి ముందు ఏ1గా ఆయన్ని ప్రవేశపెట్టారు. ఈ ఉదయం రఘురామ బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది.

రఘురామ అరెస్ట్ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. బెయిల్ కావాలంటే కింది కోర్టును ఆశ్రయించాలని తెలిపింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ కేసులో జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది. అదే సమయంలో రఘురామకృష్ణరాజుతో పాటు TV5, ABNలపై కూడా సీఐడీ కేసులు నమోదు చేసింది. A1గా రఘురామకృష్ణరాజు, A2గా TV5, A3గా ABNలపై కేసులు ఫైల్ చేసింది.

# ఆక్సిజన్ సేకరణ, పంపిణీలో ఏపీ పురోగతి

◆ఆక్సిజన్ సేకరణ, పంపిణీలో ఏపీ పురోగతిరాష్ట్రంలో వివిధ ఆస్పత్రులకు విస్తృతంగా ఆక్సిజన్

◆సీఎం చర్యలతో ఆక్సిజన్ సరఫరా వేగవంతం

◆కొత్తగా 3 ఐఎస్‌వో ట్యాంకులు, మొత్తంగా 6 ట్యాంకులు

◆జామ్‌నగర్ నుంచి 110 టన్నుల లిక్విడ్ ఆక్సిజన్

◆పర్యవేక్షణ అధికారి కృష్ణబాబు



అమరావతి: కోవిడ్-19 ఉధృతి నేపథ్యంలో ఒకేసారి పెరిగిన డిమాండ్‌కు తగినంతగా ఆక్సిజన్ సేకరణ, పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం గణనీయ పురోగతి సాధించిందని ఆక్సిజన్ సేకరణ, సరఫరాను పర్యవేక్షణ చేస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారి టి.కృష్ణబాబు తెలిపారు. ఆక్సిజన్‌పై ప్రధానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాసిన లేఖతో సానుకూల పరిస్థితి వచ్చిందన్నారు.

కేంద్రం.. రాష్ట్రానికి కొత్తగా మరో మూడు ఐఎస్‌వో ట్యాంకులను ఇవ్వనుందని తెలిపారు. ఈ ట్యాంకులను శనివారం మధ్యాహ్నం దుర్గాపూర్‌లో అప్పగించనుందన్నారు. ఆదివారం నాటికి కృష్ణపట్నంకు 60 టన్నుల ఆక్సిజన్‌తో ప్రత్యేక రైలు చేరుకోనుందని పేర్కొన్నారు. ఇప్పటికే దుర్గాపూర్ స్టీల్ ఫ్యాక్టరీలో 2 కొత్త ట్యాంకుల్లో ఆక్సిజన్‌ను అధికారులు నింపారని, ఒక్కో ట్యాంకులో 20 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్, మొత్తంగా 40 మెట్రిక్ టన్నులు వస్తుందన్నారు.

ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్ ద్వారా శనివారం నెల్లూరులోని కృష్ణపట్నంకు ఆక్సిజన్ ట్యాంకులు చేరుకుంటాయని, మొత్తంగా రాష్ట్రానికి 6 ఐఎస్‌ఓ ట్యాంకుల ద్వారా ఆక్సిజన్ రానుందని ఆయన తెలిపారు. ఒక్కో ప్రత్యేక రైలు ద్వారా మూడు ట్యాంకుల చొప్పున నిరంతర ఆక్సిజన్ సరఫరాకు ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొన్నారు. ఒక్కో ట్రిప్పులో 60 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్‌ను ప్రత్యేక రైలు తీసుకురానుందని తెలిపారు. ఒడిశాలో వివిధ కర్మాగారాల నుంచి ఈ ఆక్సిజన్‌ను సేకరించనున్నట్లు ఆయన వెల్లడించారు. తద్వారా నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లోని ప్రభుత్వాసుపత్రులకు రిజర్వ్‌లో ఆక్సిజన్ నిల్వలు ఉంచగలగుతామన్నారు. మరోవైపు గుజరాత్‌లోని జామ్‌నగర్ రిలయన్స్ ఫ్యాక్టరీ నుంచి మరో 110 టన్నుల లిక్విడ్ ఆక్సిజన్ శనివారం రైలు ద్వారా గుంటూరు చేరుకోనుందని తెలిపారు.

Covid Help Line
104

## భారత్ బయోటెక్ కోవ్యాక్సిన్ మరో ముందడుగు






●2 ఏళ్ల నుంచి 18 ఏళ్ల వయసు లపై టీకా క్లినికల్ ట్రయల్స్ కు నిపుణుల కమిటీ అనుమతి

●525 మంది 2 నుంచి 18 ఏళ్ల వారిపై ట్రయల్స్ జరగనున్న ఢిల్లీ ,పాట్నా, నాగపూర్ సంస్థల్లో జరగనున్న ట్రయల్స్

●18 రాష్ట్రాలకు కో వ్యాక్సిన్ సరఫరా చేస్తున్నట్లు ట్విట్టర్ వేదికగా సంధించిన భారత్ బయోటెక్ ఎండి సుచిత్ర ఎల్లా

## District COVID-19 Call Centers (24X7)

| Sl. No | District | Call Center Number |
|---|---|---|
| 1 | Srikakulam | 6300073203 |
| 2 | Vizianagaram | 08922-227950<br>9494914971 |
| 3 | Visakhapatnam | 0891-2501255, 0891-2501256, 0891-2501257 |
| 4 | East Godavari | 8842356196 |
| 5 | West Godavari | 18002331077 |
| 6 | Krishna | 9491058200 |
| 7 | Guntur | 0863-2271492 |
| 8 | Prakasam | 7729803162 |
| 9 | SPSR Nellore | 9618232115 |
| 10 | Chittoor | 9849902379 |
| 11 | YSR Kadapa | 08562-245259 |
| 12 | Anantapur | 08554-277434 |
| 13 | Kurnool | 9441300005 |

State Control Room Number: 0866 2410978
Health Advisory Helpline: 104

## మేలో నిర్వహించాల్సిన అన్ని పరీక్షలు వాయిదా వేయటం లేదా రద్దు చేయాలి

● ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నారా లోకేష్ లేఖ

● మూడ వారాల ఆందోళన, న్యాయపోరాటం తర్వాత ఇంటర్ పరీక్షలు వాయిదా వేసినందుకు కృతజ్ఞతలు

ఇదే స్ఫూర్తితో, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మే నెలలో జరిగే అన్ని పరీక్షలు వాయిదా వేయాలని/లేదంటే రద్దు చేయాలని కోరుతున్నాను. వివిధ రకాల ప్రవేశ పరీక్షలు, కళాశాల సెమిస్టర్ పరీక్షలు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి పోటీ పరీక్షలు రాష్ట్రంలో జరగాల్సి ఉంది. రాష్ట్రంలో కరోనా ఉధృతమైన పరిస్థితుల్లో రోజు వారీ కరోనా పరీక్షల నిర్వహణ లక్ష దాటటంలేదు. ఆసుపత్రుల్లో పడకలు, ఆక్సిజన్ కొరతతో అనేక మంది చనిపోతున్న ఘటనలు మీకు తెలియనివి కాదు.

మే 2021 లో జరగాల్సిన ఆఫ్‌లైన్ పరీక్షలను వాయిదా వేయాలని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఇప్పటికే అన్ని కేంద్ర సంస్థలను ఆదేశించింది. దీనిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో మే లో జరిగే అన్ని పరీక్షలను వాయిదా వేయాలని కోరుతున్నా. జూన్ మొదటి వారంలో మళ్లీ పరిస్థితిని సమీక్షించి తగు నిర్ణయం తీసుకోవాలి

నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి

Reachout to 1 Lakh readers via Rajadhani Vartalu
Call us:
94406 62699

# 'ప్రగతి భారత్' కోవిడ్ కేర్ సెంటర్



కోవిడ్ కేర్ సెంటర్ ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం ఆళ్ల నాని. చిత్రంలో ఎంపీ విజయసాయిరెడ్డి, మంత్రులు కన్నబాబు, ముత్తంశెట్టి తదితరులు

★కార్పొరేట్ స్థాయిని మించి ఉంది
★మల్టీలెవెల్ ఆక్సిజన్ విధానంతో రోగులకు పూర్తి భద్రత
★ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని

**రాజధాని వార్తలు, డెస్క్:** విశాఖపట్నం: ప్రగతి భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖలో అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన 300 పడకల కోవిడ్ కేర్ సెంటర్ రాష్ట్రానికే ఆదర్శమని ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని అన్నారు. షీలానగర్‌లోని వికాస్ కళాశాలలో ఏర్పాటు చేసిన కోవిడ్ కేర్ సెంటర్‌ను శుక్రవారం వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయిరెడ్డి, మంత్రులు.. కురసాల కన్నబాబు, ముత్తంశెట్టి శ్రీనివాసరావులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆళ్ల నాని మాట్లాడుతూ.. కోవిడ్ కేర్ సెంటర్ కార్పొరేట్ ఆస్పత్రుల స్థాయిని మించి ఉందన్నారు. ఇందులోని మల్టీలెవెల్ (నాలుగంచెల) ఆక్సిజన్ సరఫరా విధానం రోగులకు పూర్తి భద్రత కల్పిస్తుందని చెప్పారు. ఎటువంటి పరిస్థితులు ఎదురైనా అంతరాయం కలగదన్నారు. రాష్ట్రంలో అన్ని కోవిడ్ ఆస్పత్రులు ఈ విధానాన్ని పాటిస్తే విషాద ఘటనలకు ఆస్కారం ఉండదని తెలిపారు. ఇలాంటి కోవిడ్ కేర్ సెంటర్ల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. దీన్ని ప్రగతి భారత్ ఫౌండేషన్ ఏర్పాటు చేసినప్పటికీ దీని నిర్వహణతోపాటు మౌలిక సదుపాయాలను ప్రభుత్వానికి అందజేయాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు. మిగతా రాష్ట్రాలతో పోలిస్తే కోవిడ్ నియంత్రణలో ఏపీ ఎంతో మెరుగ్గా ఉందని స్పష్టం చేశారు.

### రోగులు ఇబ్బంది పడకూడదనే..

ప్రగతి భారత్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆశయాలకనుగుణంగా అత్యాధునిక సదుపాయాలతో, పూర్తి సాంకేతికతతో ఈ కోవిడ్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఆక్సిజన్ అందక రోగులు ఇబ్బంది పడకూడదనే దీన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. ఆక్సిజన్‌కు అంతరాయం లేకుండా ఒక్కొక్కటి 3,750 క్యూబిక్ మీటర్ల సామర్థ్యంతో రెండు ఆక్సిజన్ ట్యాంకులు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ట్యాంకుల ద్వారా సరఫరాకు అంతరాయం ఏర్పడితే ఒక్కోటి 60 లీటర్ల సామర్థ్యం కలిగిన 200 ఆక్సిజన్ సిలిండర్లను అందుబాటులో ఉంచామన్నారు. వీటికి అంతరాయం ఏర్పడితే ఒక్కో రోగి బెడ్ వద్ద 47 లీటర్ల సామర్థ్యం కలిగిన 150 సిలిండర్లను అందుబాటులో ఉంచినట్టు పేర్కొన్నారు. పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

APSSDC
Andhra Pradesh State Skill Development Corporation
Skill AP APSSDC
apssdc.in | Ap State Skill Development | AP_SKILL | 1800-425-2422
Online Internship Training Programs
CSE/ECE/IT/EIE/EEE/ECM/OTHER
1. Android Application Development
2. Web Development Using Django
3. Data Science Using Python
4. Internet of Things
5. Embedded Systems
6. AWS
CIVIL ENGINEERING
1. REVIT
Eligibility: Engineering Students & Graduates
Internship Program Starts from 24-05-2021
Fee: ₹ 1000 /-
Duration: 45 - 60 Days
SCAN QR CODE To Know More
REGISTRATION LINKS
https://www.apssdc.in (or) http://engineering.apssdc.in/
apssdc.in | AP State Skill Development | AP_Skill | 1800-425-2422

RAJADHANI CLASSFIED Ad. Call
9440662699 rajadhanivartalu.com

EDUCATION
◆ అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్ మంగళగిరి, 08645-246878
◆ యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి
◆ ఎయిమ్స్ హాస్పిటల్ మంగళగిరి 94930657
◆ విట్ యూనివర్సిటీ ఏపీ ఐనవోలు 0863-2370444
◆ SRM University AP, Neerukonda, 0863-2429299
◆ Kallam Engineering College, Guntur 0863-2119726

VENDORS
◆ YSR Bahujana Sankchema Sangham, 6305479394
◆ సాగర్ బోర్ వెల్స్ ప్రో.మల్లవరపు రమేష్ బాబు మంగళగిరి, 7881075683, 9652246869
◆ Ravikant , IT consulting 9908188454
◆ Divya Wedding Cards Vijayawada, 0866-2479651
◆ Films-direction Firoz, 9246400125
◆ Video Shooting Hareesh, 9666643567
◆ NRI Insurence needs call Naveen at 6305479394
◆ Galisa S Real Estate Amaravati, 7288851163
◆ Madhu Graphics Designer Hyderabad 6303728907
◆ Ecommerce Consulting call Naveen, 9008640610

HOSPITALS
◆ Chintaluru Ayurvedam Dr.D.Vishwanath Visakhapatnam, 9032990138
◆ డా. రహీమ్ బాషా హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం,గుంటూరు జిల్లా 8008685824
◆ అష్రఫ్ మెటర్నిటీ, ఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, డా.యంఎ.రెహమాన్ విజయవాడ 0866-2475087
◆ Sastry Balm Ayur-Mangalagiri 7999959999
◆ Nuface Clinic Dr.Mehboob Shaik 9849122788
◆ A.Yesubabu Newcity Limb Ctr, Guntur 9951066705

INSTITUTIONS
◆ జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్, 9394139239, 8143444459
◆ ఎట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్ 0866-2466675
◆ ఐవిస్ ఇ-సర్వీలియన్స్ కంపెనీ,మంగళగిరి info@ivis.net, 040-40038590
◆ APSSDC Helpline Tadepalli 8004252422
◆ ChaitanyaG.G. Bank Rayapudi, Guntur Dt. 08645-244266
◆ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం 0866-2452129
◆ APNRT Helpline,Tadepalli 0863-2340678
◆ USA Smartdeals Gloves,masks, 2489965595
◆ శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్, మంగళగిరి 9959308664
◆ పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్ , మంగళగిరి, 08645-234002
◆ ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు, మంగళగిరి 789998999
◆ సిహెచ్.చంద్రశేఖర రెడ్డి దినూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ 08645-275239
◆ ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి 994860855
◆ Digital Exponents, Kishore Reddy; 7793903754 digitalexponents.in

CHARITABLE
◆ Immanuel Church, Inavolu 9866777439
◆ రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999
◆ Santiduta ministries Mangalagiri, 9110521321
◆ Gnanandam,Inavolu Church, 8790878542
◆ SriSarada Peetham Visakhapatnam, 0891-2763332
◆ యస్.బాలాజీ గుప్తా అధ్యక్షులు గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం, 9848129054
◆ Design-Efliers & Letters Call Ram 9182147451

పెళ్లి పందిరి
◆ కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్స్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
◆ జానీ మ్యారేజ్ లింక్స్
అన్ని కులాల వారికీ వివాహ సంబంధముల కొరకు, సంప్రదించండి విజయవాడ - 985394613

NANI SWEETS
MANGALAGIRI
8374220220
9989229799

For all your DTP works call
940662699

# ప్రభుత్వ వైఫల్యమే-బీజేపీ నేత దాసరి




**రాజధాని వార్తలు,నెల్లూరు:** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ వైఫల్యం వలన కోవిడ్ పేషంట్లకు ఆక్సిజన్ కొరత ఏర్పడి చనిపోయారని బీజేపీ రాష్ట్ర లీగల్ సెల్ కో కన్వీనర్ దాసరి రాజేంద్ర ప్రసాద్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ.. నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర బీజేపీ అధిష్టానం పిలుపు మేరకు నెల్లూరు జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. నెల్లూరు నగరంలోని పత్తేఖాన్ పేట బీజేపీ కార్యాలయంలో బీజేపీ నేత దాసరి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో వైసీపీ కి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వైసీపీ నిర్లక్ష్యం వలన కోవిడ్ బాధితులు మరణిస్తున్నారని..మరల అలాంటివి సంభవించకుండా నెల్లూరు జిల్లాలో 46మండలాల కేంద్రంలో కోవిడ్ ఆసుపత్రిలో ఆక్సిజన్,తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఎక్కువమంది కోవిడ్ బాధితులు తాకిడి వలన మరణాలు కూడా అధికమవుతాయన్నారు. అధికారులు, పాలకులు మండలాల వారీగా కోవిడ్ బాధితులకు సరైన వైద్య సేవలు అందిస్తే జిల్లాలో మరణాలు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కార్యదర్శి ఫణి రాజు ,నెల్లూరు రూరల్ మండల అధ్యక్షుడు చిలక ప్రవీణ్ కుమార్ ,సాయి తదితరులు పాల్గొన్నారు.

visit us on facebook: facebook.com/rajadhanivartaludaily

## జగన్ నిర్లక్ష్యానికి రుయా ఆసుపత్రి ఘటన నిదర్శనం

● ఆక్సిజన్ అందక సంభవించిన మరణాలు ప్రభుత్వ హత్యలే

● వైకాపా సమర్థ విధానాలతో కరోనా బారిన పడి ప్రజలు మరణిస్తున్నారు

● వ్యాక్సినేషన్ ప్రక్రియలో సరైన ప్రణాళిక లేకపోవడంతో ఆంధ్రప్రదేశ్ అట్టడుగు స్థానంలో ఉంది

● రాష్ట్రాలు వేలాది కోట్లు పెట్టి కోట్లల్లో డోసులు కొంటుంటే జగన్ రెడ్డి లేఖలు రాస్తూ కాలక్షేపం చేస్తున్నారు

ప్రతిపక్ష నేతల పై అక్రమ కేసులపైనా, అవినీతి స్కీంలో కమీషన్లు దండుకునేందుకున్న సమయం అంతా ఖర్చు చేస్తూ కరోనా నివారణ చర్యలపై మొక్కుబడిగా వ్యవహరించడం వల్లే రాష్ట్రంలో ఈ దుస్థితి ఏర్పడింది

ఆక్సిజన్ మృతుల సంఖ్య, కరోనా బాధితులకు సాయం, నివారణ చర్యలు, వ్యాక్సినేషన్ పెట్టిన ఆర్డర్లు, చేసిన చెల్లింపులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ఆక్సిజన్ అందక రాష్ట్రవ్యాప్తంగా మృతిచెందిన బాధితుల ఆత్మకు శాంతి కలగాలని తెదేపా పిలుపుమేరకు క్యాండిల్ ప్రదర్శన నిర్వహించిన అనంతరం మీడియాతో తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

# జగన్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి

● ఆక్సి జన్ అందక సంభవంచిన మరణాలు ప్రభుత్వ హత్య లే

● ఇప్పటికైనా బెడ్లు , ఆక్సి జన్ సరఫరా వెంటిలేటర్ల సౌకర్యం పై దృష్టికేంద్రీకరించాలి

● ఆక్సిజన్ లేక మృతి చెందిన కుటుంబాలకు 10లక్షలు,కరోనా మృతులకు 2లక్షలు ఆర్థిక సహాయం అందించాలి

● రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఆక్సిజన్ అందక రాష్ట్ర వ్యాప్తంగా మృతి చెందిన బాధితుల ఆత్మకు శాంతికలగాలని నివాళులు అర్పించిన మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు

● టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గంజి చిరంజీవి

**రాజధాని వార్తలు, డెస్క్:** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మూర్ఖత్వంతో కరోనా బాధితులు రోజు వందల సంఖ్యలో పిట్టల్లా రాలిపోతున్నారు..నివారణ చర్యలు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది..జగన్మోహన్ రెడ్డి గారి నిర్లక్ష్యానికి రుయా ఆసుపత్రి ఘటన నిదర్శనం మనుషుల ప్రాణాలంటే లెక్కలేదు..రెండు వారాలుగా పలు ఆస్పత్రులలో ఆక్సిజన్ అందక పదుల సంఖ్యలో కరోనా బాధితులు మృత్యువాత పడ్డారు.

రాష్ట్రంలో కరోనా విలయతాండవం చేస్తుంటే, ముఖ్యమంత్రి మాత్రం ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. తిరుపతి రుయా ఘటనకు



భాధ్యత వహించి, జగన్ మోహన్ రెడ్డి వెంటనే తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం వ్యాక్సినేషన్ విషయంలో పూర్తిగా వైఫల్యం చెందింది.. ఆక్సిజన్ లేక మృతి చెందిన కుటుంబాలకు 10లక్షలు,కరోనా మృతులకు 2లక్షలు ఆర్థిక సహాయం అందించాలని తెలుగుదేశం పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం.

If you have news please send us - 9440662699

# ప్రజా సేవలో గిరిజా న్యూరో సెంటర్

కోవిడ్-19 మహమ్మారి దేశంలో కొన్ని కోట్ల మందికి సోకి లక్షల మందిని పొట్టన పెట్టుకుంది. ఆంధ్రప్రదేశ్ లో కోవిడ్ రెండవ సారి అనుకోని విధంగా రోజూ కొన్ని వేలమందికి సోకుతోంది. అమాయక ప్రజలు, ఉద్యోగులు, అధికారులు, రాజకీయ నాయకులు సైతం కోవిడ్ బారిన పడి మరణించటం బాధాకరం. ఈ సందర్భంగా కోవిడ్-19 వ్యాధి పై అవగాహన కల్పించేందుకు ప్రముఖ న్యూరాలజిస్ట్, **గిరిజ న్యూరో సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాలం శివనారాయణ తో ఇటీవల టెలిఫోన్ ఇంటర్వ్యూను "రాజధాని వార్తలు"** పత్రిక నిర్వహించింది.






**+ కోవిడ్ -19 బారిన పడకుండా ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ?**

● ముఖ్యంగా మాస్కు ధరించటం, 6 అడుగుల భౌతిక దూరం పాటించటం, పారిశుధ్యం మీద దృష్టి పెట్టి మనం, మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవటం ప్రతి ఒక్కరు చేయాలి. 3 పొరలు సర్జికల్ మాస్కులు వాడవచ్చు. వీటిని 8 గంటలు మాత్రమే వాడాలి. ఒకవేళ తడిస్తే కొత్త మాస్కు వాడాలి.మాస్కు ధరించినప్పుడు ముక్కు, మూతి కనపడకుండా జాగ్రత్త పడాలి. మామూలు గుడ్డ తో చేసిన మాస్కు కూడా వాడవచ్చు. అలాగే యన్-95 మాస్కు ను వాడవచ్చు. యన్-95 కూడా ఒకేసారి వాడాలి. వీటిని ఉతికి మరల వాడకూడదు. భౌతిక దూరం- కనీసం 6 అడుగుల దూరం లేక అంతకన్నా ఎక్కువ దూరం మనుషుల మధ్య ఉండాలి. ఇద్దరు మనుషుల మధ్య 6 అడుగుల దూరం ఉండి ఇద్దరూ మాస్కులు ధరించి ఉంటె కోవిడ్ సోకె అవకాశాలు చాల తక్కువ. మాస్కులు లేకుండా భౌతిక దూరం పాటించకుండా కోవిద్ రోగితో 10 -15 నిముషాలు మాట్లాడితే కోవిడ్ వ్యాధి సోకుతుంది. అలాగే బయటికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చినప్పుడు స్నానం చేయటం, వీలైతే ఇంట్లో వాళ్లతో కలిసి ఉండకుండా ఐసొలేషన్లో ఉండటం శ్రేయస్కరం.

**+ కోవిడ్ రోగి హోమ్ ఐసొలేషన్ అంటే ఇంట్లో ఉన్నప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**

● కోవిడ్ పేషెంట్లు ఇంట్లో ఉన్నప్పుడు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి. వేరుగా రూమ్లో ఉండాలి. బాత్ రూమ్ షేర్ చేయకూడదు. ఎవరితో కూడా కలిసి ఉండకూడదు. ఒకవేళ కొన్నికుటుంబాల్లో ఇది సాధ్యం కాకపోతే ప్రభుత్వం సూచించిన కోవిడ్ కేర్ సెంటర్కు వెళ్లి వైద్య సదుపాయం అందుకోవాలి. సాధారణంగా తేలికపాటి వ్యాధి ఉన్నవాళ్లు హోమ్ ఐసొలేషన్ లో ఉండవచ్చు. ప్రతిరోజు అవసరమైతే డాక్టర్ సలహా తీసుకుంటూ ప్రభుత్వం ఇచ్చిన కోవిడ్ కిట్ లోని మందులు వాడాలి.

**+ హోమ్ ఐసోలేషన్ లో ఉన్నప్పుడు హాస్పిటల్ కి ఎప్పుడు వెళ్లాలి ?**

● తగ్గని జ్వరం 101 కంటే ఎక్కువగా ఐదు రోజులు ఉన్నప్పుడు, శరీరంలో ఆక్సిజన్ శాచ్యురేషన్ 94 కంటే తగ్గినప్పుడు, విపరీతమైన అలసట,నడవలేకపోవటం, ఆయాసం ఉన్నప్పుడు హాస్పిటల్ కి వెళ్లాలి.

**+ కోవిడ్ వ్యాధి తీవ్రత ఎలా ఉంటోంది ?**

● ఈ వ్యాధి తేలికపాటిగాను,ఓ మోస్తరుగాను (మోడరేట్) గాను, తీవ్రంగా (సివియర్గా) మూడు దశలలో ఉంటోంది. అంటే కొద్దిపాటి లక్షణాలు, మోడరేట్ అంటే ఆక్సిజన్ శాతం 90-94 వరకు, తీవ్రమైన కేసెస్ లో హెచ్ఆర్సిటి స్కోర్ 15 నుంచి 25 వరకు ఉంటుంది. ఈ వైరస్ మొదటి వారంలో తన సంతానాన్ని అభివృద్ధి చేసుకుంటుంది. రెండో వారంలో శరీరం దానికి రెస్పాన్స్ ఇస్తుంది. అంటే ఇన్ఫ్లమేషన్. ఇది ఎక్కువైతే హాస్పిటల్ లో ఉండి వైద్యం తీసుకోవాలి.ఇక జ్వరం వచ్చి తగ్గిన 11 రోజుల తర్వాత ఈ వైరస్ శరీరంలో యాక్టివ్ గా ఉండదు వేరే వాళ్ల కు సోకదు.

**+ ఇంట్లో ఉండే రోగులు ఉంచుకోవాల్సిన వైద్య పరికరాలేంటి ?**

● ఇంట్లో ఉండే రోగులు తప్పకుండా పల్స్ ఆక్సీమీర్, థెర్మోమీటర్ ఉంచుకోవాలి. ప్రతి నాలుగు గంటలకి ఆక్సిజన్ శాతం, జ్వరం, పల్స్ రికార్డ్ చేసుకోవాలి. జ్వరం 101 కన్నా ఎక్కువ ఉన్నా, ఆక్సిజన్ శాతం 94 కంటే తక్కువ ఉన్న డాక్టర్ ని సంప్రదించాలి. చాల మందికి 6 లేక 7 రోజుల్లో వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వం అందించిన మందులను సమయం ప్రకారం వేయాలి.

**+ కోవిడ్ రోగులు హెచ్ఆర్సిటీ టెస్ట్ ఎప్పుడు చేయించుకోవాలి? దాని వల్ల ఏమైనా నష్టమా ?**

● సిటీ స్కాన్ ఒకప్పుడు అధిక రేడియేషన్ తో ఫోటోలు తీసేది. ఇప్పుడు వచ్చిన ఆధునిక సిటీ స్కాన్ మెషిన్లు తక్కువ రేడియేషన్ తో ఎక్కువ ఫోటోలను తీస్తున్నాయి. 5 రోజులలో జ్వరం తగ్గక ఉండి, 101 కంటే ఎక్కువగా ఉన్నప్పుడు, ఆక్సిజన్ శాతం 94 కంటే తక్కువకు పడిపోయినప్పుడు సీటీ స్కాన్ చేయించుకోవాలి. దాంతో పాటుగా రక్త నమూనా పరీక్షలను చేయించుకోవాలి( సీబీపీ, సిఆర్ యస్, డి డైమర్, సీరొం క్రియాటిన్ , ఫెర్రిటిన్)

**+ కోవిడ్ రోగులకు యాంగ్జైటీ , డిప్రెషన్, సహాయం దొరుకుతుందో లేదో అని మీమాంస ఉంటుంది దీన్ని ఎలా అధిగమించాలి ?**

● పక్క ప్రణాళిక ద్వారానే. కోవిడ్ రోగికి సహజంగానే కొంతమేరకు యాంగ్జైటీ ఏకాంతంలో ఉన్నప్పుడు ఉంటుంది. కోవిడ్ రోగులు తమ దినచర్యను ప్రభుత్వ సూచనల మేరకు ప్రణాళికాబద్ధంగా నడుచుకోవాలి. తేలికపాటి వ్యాయామం చేయడం, యోగ, బ్రీతింగ్ ఎక్సర్సైజులు, ధ్యానం చేస్తే కొంత ప్రయోజనం ఉంటుంది. ఆర్థిక పరిస్థితులు కూడా కొంత ప్రభావితం చేస్తాయి. అందువల్ల ముందుగానే ప్రణాళిక వేసుకుంటే కొంతమేరకు మంచి ఫలితాలు వస్తాయి.

**+ కోవిడ్ చికిత్సలో ఆధునిక అలోపతి వైద్యంతో పాటు భారతీయ ప్రాచీన వైద్యమైన ఆయుర్వేదం, హోమియోపతి,యునాని, సిద్ధ లాంటివి తీసుకోవచ్చా ?**

● ప్రస్తుతం ఉన్న వ్యాధి కోవిడ్ శరీర కణం లోపల ఉండే పదార్థాల మీద ప్రభావం చూపుతుంది.ఈ నేపథ్యంలో చికిత్స అందించడానికి అలోపతి వైద్యం ద్వారానే సాధ్యం.మిగతా ఆయుర్వేదం,హోమియోపతి లాంటివి కోవిడ్ నివారణ చేయడం చేయడానికి పనికిరావు. ఆ చికిత్స చేసే వైద్యులు ఎవరు కోవిడ్ కి చికిత్స చేస్తామని ఎందుకు ముందుకు రాలేదు !?

**+ కోవిడ్ సమయంలో ఎలాంటి డాక్టర్ ని సంప్రదించాలి ?**

● మెజారిటీ డాక్టర్లు నీతివంతంగా పని చేస్తారు. అద్భుతంగా పని చేస్తారని నా భావన. ఎవరైతే నీతివంతంగా పనిచేస్తారో వాళ్లే విజయాన్ని సాధిస్తారు. అలాంటి కోవిడ్ కేర్ డాక్టర్ నే మీరు సంప్రదించండి.

**+ సాధారణ ప్రజలకు ఈ కోవిడ్ సమయంలో మీరిచ్చే సలహాలు ?**

● మన ప్రాణాలు మనమే కాపాడుకోవాలి. జాగ్రత్తగా ఉండటం తప్పనిసరి. ప్రభుత్వ ఆదేశాలు తప్పనిసరిగా పాటించండి. వీలైతే ఈ సమయంలో ఇంటి నుంచి బయటికి వెళ్ళకండి. అత్యంత అవసరం అయితే తప్ప బయటకు వెళ్లకూడదు. బయటికి వెళ్లి వచ్చిన వాళ్ళు ఇంట్లో ఏకాంతంగా ఉండటం మంచిది. తప్పనిసరిగా బయటికి వేళ్ళ వలసిన వాళ్ళు ,పని చేసేవాళ్ళు మాస్కులు ధరించి, మౌఖిక దూరం పాటించాలి. శానిటైజర్ని వాడాలి. ఈ వ్యాధి జూలై లోపు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది. అందువల్ల మనం క్రమశిక్షణగా నిబంధనలు పాటించాలి. అతి తక్కువ ఖర్చుతో ఇంట్లో ఉండే అవకాశాలను చూసుకోవాలి.

**+ కోవిడ్ -19 చికిత్స ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎలా ఉంది?**

● మానవత్వమే లేదు. హక్కుల కోసమే ఉన్నామని బాధ్యతను మరిచిన వైద్య సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, పాలకులు వారి వారి ప్రాంతాలలో ఆసుపత్రులను తరచుగా సందర్శించటం, హాస్పిటల్ ప్రాంగణంలోనే ఉంటె కోవిడ్-19 రోగులకు సమయానుసారం నాణ్యమైన వైద్యం అందే అవకాశం ఉంది. దురదృష్టవశాత్తు అలా జరగట్లేదు. ప్రభుత్వం నుండి సత్వర స్పందన ఉంటె ప్రజారోగ్యానికి మేలు జరుగుతుంది.

**+ కోవిడ్ వాక్సినేషన్ ప్రక్రియలో సమస్యలు ఏంటి ?**

● అనేక ప్రదేశాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వ్యాక్సిన్ వేస్తున్నారు, కానీ భౌతిక దూరం పాటించడంలేదు. దీనివల్ల కోవిడ్ వ్యాధి ఒకరి నుంచి ఇంకొకరికి సోకే అవకాశం ఉంది. సోకుతోంది కూడా. కమ్యూనిటీ అంతా సోకే అవకాశం ఉంది.

**+ వాక్సిన్ సమకూర్చు కోవడంలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర ?**

● కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుగానే అడ్వాన్స్ డబ్బులు చెల్లించి వ్యాక్సిన్ సమకూర్చుకోవాల్సింది లేక సొంతంగా తయారీ చేపట్టవలసింది. ప్రజలకుకు భద్రతా భావం ప్రభుత్వాలు కల్పించాలి. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలకు ముందు చూపు లేదు.

**+ కోవిడ్ వ్యాక్సినేషన్ పై మీ సలహా ఏమిటి ?**

● ప్రతి ఇంటికి నిర్బంధ వ్యాక్సినేషన్ వేయాలి. వేయించుకోని వారికి శిక్ష వేయాలి. ప్రభుత్వం ముందుగా వ్యాక్సిన్ ను అందుబాటు లోకి తెచ్చుకొని ప్రజలందరికీ త్వరగా, వీలైతే ఉచితంగా వ్యాక్సిన్ వేయాలి. అప్పుడే కోవిడ్ ను కట్టడి చేయగలం. దాంతో సమాజానికి, దేశానికీ లాభం.

**+కోవిడ్-19 మహమ్మారి వ్యాధి నేపథ్యంలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల పర్యవేక్షణ ఎలా ఉంది ?**

● ప్రభుత్వ , ప్రైవేట్ హాస్పిటల్స్ లో ఉన్న రోగులకు అందిస్తున్న వైద్యం, హాస్పిటల్స్ పర్యవేక్షణ ఆశించినంత స్థాయిలో లేదు. ప్రతి హాస్పిటల్స్ లో కెమెరాలు, వాయిస్ రికార్డర్స్ పెట్టి వాటిని ముఖ్యమంత్రి, డీజీపీ, చీఫ్ సెక్రటరీ, మంత్రులు, జిల్లా కలెక్టర్లు, కోవిడ్-19 కోఆర్డినేటర్ లకు అనుసంధానం చేయాలి. తద్వారా సెకండ్స్ లో రియల్ టైం డేటా తో ఎక్కడ ఏమి జరుగుతుందో తెలుసుకోవచ్చు. సత్వర చర్యలతో ప్రభుత్వం ప్రజలకు సమయానుకూలంగా వైద్యం అందించవచ్చు.

**+ ప్రస్తుత పరిస్థితుల్లో గ్రౌండ్ లెవెల్లో కోవిడ్ నివారణ, నియంత్రణ పనులు ఎలా జరుగుతున్నాయి ?**

● ప్రభుత్వ ఆదేశాలను కొంతమంది నిర్లక్ష్య ధోరణితో పాటించకపోవడం వల్ల రోగులకు ప్రాణాపాయం జరుగుతోంది. అందువల్ల ప్రభుత్వ నియంత్రణ, పర్యవేక్షణ అత్యవసరం. 104 నెంబర్ కి ఫోన్ చేస్తే దాదాపు 20 నిమిషాలు వేచి ఉండాల్సి వస్తోంది అని ప్రజలు చెప్తున్నారు. ఆ తర్వాత బెడ్లు ఉంటాయో లేదో ప్రజలలో విశ్వాసం లేదు. ప్రభుత్వం చొరవ తీసుకుని 104 సేవలను ఏంతో మెరుగు పరచవలసిన ఉంది.

**+ కోవిద్ రెండవ వేవ్ లో భారతదేశంలో లక్షల కోవిడ్ కేసులు పెరగడానికి కారణం ?**

● ప్రభుత్వాలు నిర్లక్షయంగా, ముందు చూపు లేకుండా, ప్రజారోగ్యాన్ని పక్కనపెట్టి అనేక రాజకీయ మీటింగ్లు, కుంభమేళాలు, రాజకీయ ర్యాలీలు, ఫంక్షన్లు , రాజకీయ ప్రసంగాలు, ఎలక్షన్స్ జరపటం జరపటం, ప్రార్ధన ప్రదేశాల్లో భౌతిక దూరం పాటించకపోవడం తో కోవిడ్ విజృంభించింది.

**+ లాక్ డౌన్ గురించి మీ అభిప్రాయం ?**

● ఆధునిక దేశమైన అమెరికా శాస్త్రవేత్త డాక్టర్ ఫౌజి భారతదేశంలో కనీసం మూడు వారాల లాక్ డౌన్ పెట్టాలని అభిప్రాయపడ్డారు. దీన్ని కేంద్ర, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయి. ఇది వైఫల్యమే.

**+ ప్రభుత్వం కోవిడ్ -19 మహమ్మారిని ఎలా నియంత్రించ గలదు ?**

● లాక్ డౌన్ పెట్టాలి. ఇంటిటా ఉచితంగా నిర్బంధ వాక్సిన్ ఇవ్వాలి. ఎవరైనా వాక్సిన్ తీసుకోకపోతే వారిపై కఠినమైన శిక్షపడే చర్యలు ప్రభుత్వం అమలు చేయాలి. ఒకవేళ వాక్సిన్ అమ్మేటట్లైయితే అన్ని చోట్ల ఒకే రేటు ఉండాలి. బీద ప్రజలకు ఉచితంగానే ఇవ్వాలి.

**+ ప్రభుత్వ అధికారులు, పాలకులు తమ బాధ్యత, హక్కులులకు ఎలాంటి ప్రాధాన్యంతో నిర్వహిస్తున్నారు ?**

● పాలకులు, అధికారులు వారి బాధ్యతలను వారి హక్కులను గుర్తించాలి. కేవలం హక్కులు అనుభవిస్తూ బాధ్యతలను మరచి పోతున్న కొంతమంది పాలకులు, అధికారులు ఉన్నారు. వారు తమ బాధ్యతలను గుర్తించి ప్రజలకు సేవ చేయాలి. అలాగే ప్రజలు కూడా బానిసత్వంలో ఉండకూడదు. వారి హక్కులు తెలుసుకోవాలి. ప్రజలకు కానీ, పాలకులకు కానీ , అధికారులకు కానీ వారి యొక్క నైతిక విలువలే బలం.

**+ కేంద్రం , వివిధ రాష్ట్రాలలో చోటు చేసుకుంటున్న పరిణామాలు, ఎలాంటి దుష్ప్రభావాలు ప్రజలపై చూపుతున్నాయి?**

● పాలకులలో కులతత్వం, మతతత్వం, అవినీతి, అజ్ఞానం లాంటివి ఎక్కువ కనబడుతున్నాయి. వాటితోనే అధికారంలోకి వచ్చారు. వారి అజ్ఞానం వల్ల కరోనా మహమ్మారి సామాన్య ప్రజలను, అలాగే అందరిని కాటు వేసింది, వేస్తోంది. వీటికి ప్రధాన కారణం పనిచేసే పాలకులను ఎన్నుకోవడంలో ప్రజల వైఫల్యమే. ఎవరైనా పని చేసే వారికి ఓటు వేయాలి. ఉదాహరణగా కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పినట్లుగా మా పని చూసి ఓటు వేయమన్నప్పుడు, పని చేసేవారికి పట్టం కట్టిన ఉదంతం కేరళలో చూశాం. అలాగే కేంద్ర రాష్ట్రాల మధ్య అవగాహనా లోపం, పరస్పర సహకారాలు క్షీణిస్తున్నాయి.

**+ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు గురించి చెప్పండి !**

● దురదృష్టవశాత్తు కేంద్ర, రాష్ట్ర పాలకులకు మధ్య, కొంతమంది అధికారులకు అధికారుల మధ్య ప్రత్యర్థి ఎవరో, శత్రువు ఎవరో తేడా తెలియటం లేదు. ప్రత్యర్థిని శత్రువుగా చూసి ఇబ్బంది పెట్టే కన్నా ప్రత్యర్థి కంటే మెరుగైన పాలన అవకాశాలను అమలు చేస్తే వారు ప్రజల్లో మనస్సును గెలుచుకుంటారు. అలాగే అధికారులు కూడా మెరుగైన పనితీరును ప్రదర్శిస్తే కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి పథంలో నడుస్తాయి.

**+ కోవిడ్ నియంత్రణలో మన ప్రభుత్వ అధికారులకు, పాలకులకు మీరిచ్చే సలహా ?**

● కోవిడ్ నియంత్రణలో పాలకులకు, అధికారులకు వారి వారి హక్కులు కాపాడు కుంటూ వారి బాధ్యతలను గుర్తుంచుకోవాలి. పాలకులు కానీ అధికారులు కానీ ప్రజలకు సేవకులని మరచిపోకూడదు. సేవ చేయాల్సిందే. ప్రజాస్వామ్యంలో ప్రజలే రాజులు. ఇది తెలియక సామాన్య ప్రజలు ప్రస్తుతం ఉన్న రోగులు ఇబ్బంది పడుతున్నారు. ప్రజలు బాధ్యతగా కేంద్రంలో , వివిధ రాష్ట్రాలలో సరైన నాయకుడికి ఓట్లు వేసి ఎన్నుకోవడమే. ఒక మంచి ప్రభుత్వానికి ఉదాహరణగా కేరళ ను చెప్పుకోవచ్చు. ఆ రాష్ట్రంలో హాస్పిటల్స్లో ఆక్సిజన్కు కొరత లేదు. కోవిడ్ నియంత్రణలో కేరళ ఒక రోల్ మోడల్గా చెప్పవచ్చు. వారు పరిస్థితిని అదుపులోకి తెచ్చుకున్నారు.

**+ ప్రైవేట్ హాస్పిటల్లో ఎక్కువ ఫీజులు ఎందుకు తీసుకుంటున్నారు ?**

● ఈ కోవిడ్ సమయంలో వైద్య సిబ్బంది పని చేయడానికి ఇష్టపడటం లేదు. కొంతమంది పని చేసేవాళ్ళు ఉన్నప్పటికీ ఎక్కువ శాలరీలు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యాధికి ప్రభుత్వం నుంచి ప్రైవేటు ఆసుపత్రులకు సహకారాలు లేవు. ప్రైవేట్ ఆసుపత్రిలో ఆక్సిజన్ సప్లై లేదు. మార్కెట్లో కొందామంటే అధిక రేట్లు. అలాగే బ్లాక్ లో అమ్ముతున్నారు. దీనిపై ప్రభుత్వ పర్యవేక్షణ ఆశించినతగా లేదు.హాస్పిటల్లో పనిచేసే వైద్య సిబ్బందికి ఇన్ఫెక్షన్ వచ్చే రిస్క్ ఉంది. దాంతో చాలామంది భయపడుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రైవేట్ హాస్పిటల్ లో బెడ్ దొరకడం కష్టం. ఒకవేళ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రోగులకు సేవలందించారని చెప్తున్న వారిచ్చే పన్నెండు సంవత్సరాల క్రితం రేటు సరిపోవట్లేదు. అందువల్ల ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్య ఖర్చులకు కొంచెం ఎక్కువగానే ఉంటుంది.

**+ ప్రస్తుతం ఉన్న యువ డాక్టర్లకు మీరు ఇచ్చే సలహాలు ?**

● గుణం బట్టి కులం, పని బట్టి గౌరవం, బాధ్యతని బట్టి విలువ వస్తాయి. వైద్యులు ప్రజలకు వారి బాధ్యతలను గుర్తించి రోగులకు సేవ చేయాలి. మానవత్వం, సమానత్వం, సంస్కారం దేశభక్తితో పనిచేసే వాళ్ళను నంది కులం కి చెందిన వారు అంటాను. నేను నంది అయితే నా పిల్లలు కూడా నందులవుతారు. అలాగే కులతత్వం, మతతత్వం,అవినీతి, అజ్ఞానంతో పనిచేసే వాళ్ళను పందులంటాను. ఏది కావాలో దేశ పౌరులు, వైద్యులు కూడా నిర్ణయించుకోవాలి. సామాజిక సహాయం చేయాలి. సమాజాన్ని సంతోషపరిచే దిశగా పని చేయాలి. మేలు చేయాలి. కీడు చేయొద్దు. అన్యాయంగా అధిక ఫీజులు తీసుకోవద్దు. ఒకరికి కీడు చేస్తే మనకు కీడు జరుగుతుంది.

**+ ప్రస్తుత సమాజంలో మీరు గమనించిన మార్పులేంటి?**

● నైతిక విలువలు ప్రజలు మరవటం, సంపాదన మీదే ద్యాస, సిగ్గు మరచి తాగటం, పతనమైన రాజకీయ విలువలు, కొన్ని సందర్భాలలో వ్యవస్థలను తప్పుదారి పట్టించే వివిధ రాజకీయ పార్టీలు ఇవన్నీ కూడా భారతదేశపు పురోగతికి అడ్డంకులు. ప్రజలు గమనించి తమ తమ పిల్లలను మంచి మార్గంలో పెంచి వారికి ఉన్నత విద్య అందించే ప్రయత్నం ప్రతి కుటుంబం చేస్తే విద్యతో సమాజ పురోభివృద్ధి తద్వారా దేశాభివృద్ధికి బాటలు వేసినవారవుతారు.

**+ మీ గురించి చెప్పండి?**

● స్వగ్రామం బాపట్ల, అక్కడే ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నాను. మెరిట్ ప్రాతిపదికన ఎం బి బి ఎస్ తరువాత ఎండి గుంటూరు వైద్యశాలలో చదువుకున్నాను. చిత్ర ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సెస్ (డి యస్ టి కి చెందిన ఉత్తమ రీసెర్చ్ సంస్థ)లో ఒక సంవత్సరం పాటు డి.యం గా శిక్షణ పొందాను. గత మూడు దశాబ్దాలుగా వైద్య వృత్తిలో ఉన్నాను. ప్రతి శని , ఆది వారాల్లో మెడికల్ క్యాంపు లు నిర్వహిస్తున్నాను. ఉమ్మడి రాష్ట్రంలోని 36 గ్రామాలకు దాదాపు 36 వేల మందికి వైద్య సేవలను ఫ్రీ క్యాంపుల ద్వారా చికిత్సలు అందిస్తున్నాం. అత్యంత పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలనే తపనతో ఈ వైద్య క్యాంపులు నిర్వహిస్తున్నాం. దేశానికి రుణపడి ఉన్నాం అనే భావనతో ఇవన్నీ చేస్తున్నాను. 1998 లో విజయవాడ లో 100 పడకలతో విమ్స్ హాస్పటల్ ను ప్రారంభించాను. తదుపరి 2009లో హాస్పిటల్ ను వేరే డాక్టర్కు అప్పగించి సొంతగా ప్రాక్టీస్ మొదలు పెట్టాను.

గత 12 సంవత్సరాలుగా విజయవాడ, కానూరులో "గిరిజా న్యూరో సెంటర్" ద్వారా ఓపీ వైద్య సేవలు అందిస్తున్నా. హాస్పిటల్లో అడ్మిషన్ అవసరమైతే స్థానిక హాస్పిటల్స్కు పంపిస్తాను.

-హుస్సేన్ ఖాన్, ఎడిటర్, రాజధాని వార్తలు

## ఉసిరి.. ఎన్నెన్నో ఉపయోగాలు



◆విటమిన్ ఉసిరి.. ఎన్నెన్నో ఉపయోగాలు
◆రోగ నిరోధక శక్తిని పెంచే సి విటమిన్
◆టాబ్లెట్ల కంటే ఉసిరి మేలు

అమరావతి: వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించటంలో ఉసిరి అద్భుతంగా పని చేస్తుందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. కరోనా బారిన పడినవారికి తొలి రోజు నుంచి కోలుకునేంత వరకు వాడే మందుల జాబితాలో 'సీ'తో పాటు పలు విటమిన్ల టాబ్లెట్లు ఉంటున్నాయి. వీటిలో ప్రధానమైన సీ విటమిన్ కోసం టాబ్లెట్ వాడటం కన్నా ఉసిరి కాయను నేరుగా లేదా పొడి రూపంలో తీసుకుంటే మేలని సలహా ఇస్తున్నారు. ఇది వైరస్లను నివారిస్తుంది. గుండె జబ్బులు, అధిక రక్తపోటు, రక్త కణాల హీనతను తగ్గించడంతో పాటు జీర్ణశక్తిని పెంచుతుంది. ప్రస్తుత కరోనా పరిస్థితుల్లో రోగ నిరోధక శక్తిని పెంచేందుకు ఇదొక బూస్టర్గా పని చేస్తుందని డాక్టర్ జి.భార్గవ్ వివరించారు.

**ఉసిరితో ఉపయోగాలు**

విటమిన్ సీ,రీ కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, కెరోటిన్, బీ-కాంప్లెక్స్తోపాటు ఇతర విటమిన్లు, ఖనిజాలు ఉసిరిలో ఎక్కువ. చక్కెర వ్యాధిని అదుపులో ఉంచేందుకు ఉసిరి దివ్య ఔషధంగా పేర్కొంటున్నారు. ఇందులో ఉండే క్రోమియం చక్కెర వ్యాధిని అదుపులో ఉంచేందుకు తోడ్పడుతుంది. గుండె కవాటాలు మూసుకుపోకుండా క్రోమియం నివారిస్తుంది. ఆయుర్వేదంలో ఉసిరి వినియోగం చాలా ఎక్కువ. చెడు కొలెస్ట్రాల్ను తగ్గిస్తుంది. మార్కెట్లో ఉసిరి కాయలతోపాటు పొడి, మాత్రల రూపంలోనూ లభిస్తోంది. తేనెతో కలిపి ఉసిరిని తీసుకుంటే ఆస్తమా, శ్వాసకోశ సమస్యలను దూరం చేసుకోవచ్చు.

**రాష్ట్రంలో 11,982 టన్నుల ఉత్పత్తి**

ఉద్యాన శాఖ అంచనా ప్రకారం రాష్ట్రంలో 13,336 ఎకరాల్లో ఉసిరి పంట సాగవుతోంది. ఏటా దిగుబడి 11,982 టన్నుల వరకు ఉంది. ఒకప్పుడు శీతాకాలంలో మాత్రమే దొరికే ఉసిరి కాయలు ఇప్పుడు అన్ని కాలాలలోనూ లభిస్తున్నాయి. అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, జర్మనీ, కెనడా, దక్షిణ కొరియా, హాంకాంగ్, మలేషియా, ఫ్రాన్స్, లెబనాన్, స్విట్జర్లాండ్, స్వీడన్, జపాన్, నార్వే, డెన్మార్క్, చెక్ రిపబ్లిక్, ఆస్ట్రియా తదితర దేశాలకు ఇక్కడి నుంచి ఎగుమతి అవుతోంది.

**దివ్య ఔషధమే**

ప్రస్తుత కరోనా కాలంలో ప్రజలకు ఆరోగ్యంపై శ్రద్ధ పెరిగింది. సహజ సిద్ధంగా దొరికే పండ్లు, కాయలు, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులపై ఆసక్తి పెరిగింది. అందుకే ప్రత్యామ్నాయ వైద్య పద్ధతులను పాటిస్తున్నారు. అందులో భాగంగానే జనం ఇటీవల కాలంలో ఉసిరి ఉత్పత్తులను ఎక్కువగా వాడుతున్నారు. ఉసిరి కచ్చితంగా రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అనేక వ్యాధులను నయం చేస్తుంది.

– డాక్టర్ కె.అప్పారావు
ఆయుర్వేద వైద్య నిపుణులు

Reachout to 1 Lakh readers via Rajadhani Vartalu
Call us: 94406 62699




## రంజాన్ తోఫా పంపిణీ మాజీ ఎంపీటీసీ సభ్యులు నూతక్కి ఏడుకొండలు ఆధ్వర్యంలో...

**రాజధాని వార్తలు, తాడేపల్లి:** తాడేపల్లి టౌన్, బోసుబొమ్మ సెంటర్లో, పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా, ముస్లిం సోదరులకు ,రంజాన్ తోఫా, సరుకులు, పంపిణీ మాజీ ఎంపీటీసీ సభ్యులు నూతక్కి ఏడుకొండలు ఆధ్వర్యంలో జరిగినది. ముఖ్యఅతిథిగా రాష్ట్ర మైనార్టీ నాయకులు, శ్రీ ఎండి ఇబ్రహీం, చాగంటి పార్టీ పూర్ణచంద్రరావు, దావులూరి శ్రీనివాసరావు, కొల్లూరు సాయి బ్రదర్స్ , షేక్ నాగూర్ వలి, షేక్ మీరా వలి, షేక్ ఖాసింబీ, జీవి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు, తొలుతగా,శ్రీ ఎమ్డి ఇబ్రహీం గారికి, శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు.

## స్నేహశీలురు, సౌజన్యమూర్తులు శ్రీమతి, శ్రీ దాసరి అశ్వనీ కుమార్ దంపతులకు అశ్రునివాళి...



మంగళగిరి విద్యా రంగంలో తమదైన శైలిలో దశాబ్దాలుగా చెరగని ముద్ర వేసి, అనూహ్యంగా కానరాని లోకాలకు తరలి వెళ్లిన దాసరి అశ్వనీ కుమార్ దత్ దంపతులకు మా నివాళులు అర్పిస్తున్నాము. న్యూ కెన్నడీ హైస్కూల్ వ్యవస్థాపకులుగా అందరి మన్ననలను పొంది, వేలాది విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దిన గురువులుగా మీరు అందరి హృదయాలలో చిరస్థాయి గా నిలిచిపోతారు. "రాజధాని వార్తలు " కు కూడా మీరు ఆత్మీయులు గా, అభిమానులు గా ఉన్నారు. మీ స్నేహాన్ని, మీ జ్ఞాపకాలను ఎప్పటికీ మరువలేము.

– హుస్సేన్ ఖాన్
రాజధాని వార్తలు,వ్యవస్థాపక ఎడిటర్

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, Andhra Pradesh; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699,Email: rajadhanivartalu@gmail.com